ప్రజాశక్తి
శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు దుర్మరణం

అంతా కుటుంబ సభ్యులే

గన్నవరంలో లారీని ఢీకొన్న కారు

ప్రజాశక్తి - ఎ.కొండూరు, గన్నవరం : ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. ఓ ప్రమాదంలో ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని గ్యాస్ సిలిండర్ల లోడుతో వెళుతున్న లారీ ఢీకొనడంతో తండ్రీ కొడుకులు మరణించారు. మరో ప్రమాదంలో ఆగి ఉన్న లారీని కారు ఢీకొని ఇద్దరు చనిపోయారు. ఎన్‌టిఆర్ జిల్లా మండల కేంద్రమైన ఎ.కొండూరు అడ్డరోడ్డు సమీపంలో తిరువూరు–విజయవాడ జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకులు దుర్మరణం పాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎ.కొండూరు అడ్డ రోడ్డుకు చెందిన మామిళ్ళ శ్రీనివాసరావు (42), ఆయన కుమారుడు మామిళ్ళ ప్రసంగి కుమార్ (19)తో కలిసి బుధవారం రాత్రి తమ బడ్డీకొట్టు మూసివేసి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్లారు. సమీపంలోని మామిడి మార్కెట్ వద్ద వాహనాన్ని పార్క్ చేసి అందులో ఉన్న వస్తువులను తీస్తున్న సమయంలో తిరువూరు వైపు నుండి మైలవరం వైపు వెళుతున్న గ్యాస్ సిలిండర్ల లారీ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. లారీ డ్రైవర్ అజాగ్రత్తగా, హారన్ మోగించకుండా నడుపుతూ శ్రీనివాసరావు, యన కుమారుడు ప్రసంగి కుమార్‌లను వెనుకవైపు నుండి ఢీకొట్టాడు. దీంతో వారిద్దరి తలలకు బలమైన గాయాలై తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో స్కూటర్ కూడా పూర్తిగా ధ్వంసమైంది. మృతుల కుటుంబ సభ్యుడు మామిళ్ళ కుటుంబరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎ.కొండూరు ఎస్ఐ చల్లా కష్ణ తెలిపారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈప్రమాదంలో తండ్రీ కొడుకులు చనిపోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు అందరినీ కంటతడి పెట్టించాయి.

మరో ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు కలిసి కారులో ఆస్పత్రికి వెళ్లి తిరిగి (మిగతా 2లో)

సాంస్కృతిక సంబరాల్లో నృత్య ప్రదర్శనలు

దసరా సంబరం

యువతలో సృజనాత్మక శక్తిని పెంపొందించడంతో పాటు సమాజం పట్ల అవగాహన పెంచేందుకు సేఫ్, ఎంబివికెతో పాటు పలు సంస్థలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'దసరా సాంస్కృతికోత్సవాలు' గురువారం విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. 'చెడును దనుమాడుదాం-మంచిని పెంచుదాం' అనే థీమ్‌తో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు కళాశాల విద్యార్థుల నుండి మంచి స్పందన లభించింది వార్త 4లో

అన్నదానం చేస్తున్న సిఐటియు నాయకులు వి.ఉమామహేశ్వరరావు, కె.ఉమామహేశ్వరావు

వరద బాధితులకు పరిహారం పెంచాలి : సిఐటియు

వార్త 8లో

పేర్ని ఇంటి ముందు జనసేన ధర్నా

వార్త మెయిన్‌లో

వైసిపి నేతల కుళ్లు రాజకీయాలను ప్రజలు సహించరు

మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : వైసిపి నేతలు కుళ్లు రాజకీయాలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. గురువారం ఆయన మచిలీపట్నంలో మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ నేతల దుర్మార్గాలకు మొన్నటి ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. అప్పటి నుండి కనిపించని నేతలు ఇప్పుడు కలుగుల్లోంచి బయటకొచ్చి కుళ్లు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. గత ఐదేళ్లు వారు చేసిన దుర్మార్గాలు, కూసిన కారు కూతలను రాష్ట్ర ప్రజలు మరచిపోలేదన్నారు. వరదలొచ్చి కష్ణా జిల్లా మొత్తం అతలాకుతలమైపోతే.. వీరంతా ఎక్కడున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పది రోజులపాటు బస్సులోనే నిద్రపోతూ, అర్ధరాత్రి వరకు ప్రజల సమస్యలపై ఆరా తీసి, ఎప్పటికప్పుడు అధికారుల్ని అప్రమత్తం చేసిన చంద్రబాబును విమర్శించడానికి సిగ్గుండాలన్నారు. ప్రజలు ఎలా పోయినా తమకు రాజకీయ కుట్రలే కావాలనుకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. జిల్లాలో వైసిపి నేతలు చేసిన భూ దందాలు, కబ్జాల కారణంగానే బుడమేరు వరద ప్రజలను అవస్థలకు గురి చేసిందన్నారు. ఆక్రమణలపై త్వరలోనే కఠిన చర్యలుంటాయన్నారు. గ్రామపంచాయతీలలో రహదారుల నిర్మాణం వంటి అభివద్ధి పనులు చేపట్టడం కోసం కేంద్ర ప్రభుత్వం నుండి 6 వేల కోట్ల రూపాయలు విడుదల చేయించేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతగానో కషి చేశారన్నారు. అభివద్ధిపై పేర్ని నాని, కొడాలి నాని చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యల గురించి ఏ రోజూ పట్టించుకోని వారు ఇప్పుడు తమ ఉనికికి ప్రమాదం వాటిల్లిందని తెలిసి దిక్కుమాలిన రాజకీయాలు చేస్తున్నరన్నారని విమర్శించారు. జిల్లాలో కొడాలి నాని, పేర్ని నాని, సహా వైసీపీ ముఠా చేసిన దుర్మార్గాలన్నింటినీ (మిగతా 2లో)

గన్నవరంలో నిధులు దుర్వినియోగం

విచారణలో తేల్చిన డిఎల్‌పిఒ నివేదిక

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం పంచాయతీ సర్పంచ్, పాత కార్యదర్శి కలిసి పంచాయతీ నిధులు రూ.1.58 కోట్లు దుర్వినియోగం చేశారని అధికారులు గుర్తించారు. గ్రామ పంచాయతీ పరిపాలనపై రాబడిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో గుడివాడ డివిజనల్ పంచాయతీ అధికారి విచారణ చేపట్టి నివేదిక ఇచ్చారు. అవినీతి రుజువు కావడంతో సర్పంచ్ గ్రామ పంచాయతీ నిధులు డ్రా చేసే అధికారాన్ని తొలగించారు. గన్నవరానికి చెందిన ముప్పనేని రవి కుమార్, బెజవాడ నాగరాజు, యల్.వి.ప్రసాద్, ఇతర వార్డు సభ్యులు... గన్నవరం గ్రామ పంచాయతీలో కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో దీనిపై విచారణ చేయాలని డిపిఓను కలెక్టర్ ఆదేశించారు. డిపిఓ ఆదేశాల మేరకు గుడివాడ డిఎల్‌పిఒ పంచాయతీకి వచ్చి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. రికార్డులు పరిశీలించారు. అలాగే గ్రామ పంచాయతీ చేపట్టే పనుల్లో ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించి అనేక అక్రమాలు జరుగుతున్నాయని, సర్పంచ్, (మిగతా 2లో)

జర్నలిస్టులపై ఎంఎల్‌ఎ వ్యాఖ్యలు ఆందోళనకరం

ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు

సమావేశంలో మాట్లాడుతున్న జి.ఆంజనేయులు

ప్రజాశక్తి - తిరువూరు : సమాజంలో జరుగుతున్న అక్రమాలను, అన్యాయాలను వెలికితీసి ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్న విలేకర్లను బెదిరించి, బట్టలూడదీసి కొడతానని తిరువూరు ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావు చేసిన అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి ఆందోళన కలిగిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(ఎపిడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎపిడబ్ల్యూజెఎఫ్ సమావేశం ఎం.వి.నారాయణ అధ్యక్షత జరిగింది. పాత్రికేయులు రాసిన కథనంలో ఏవైనా అవాస్తవాలు ఉంటే పత్రికా ప్రకటన ద్వారాగానీ, మీడియా సమావేశం ద్వారాగానీ వివరణ ఇవ్వొచ్చని లేదా ఖండించ వచ్చని, కానీ ఎంఎల్‌ఎ అసభ్య పదజాలంతో జర్నలిస్టులను దుర్భాషలాడడం బాధాకరమని అన్నారు. జర్నలిస్టులకు ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయని, పలు సమస్యలపై జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ పలువురు జర్నలిస్టులు ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని ఆంజనేయులు పేర్కొన్నారు. జర్నలిస్టులంతా ఐక్యంగా తమ సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈనెల 28న టిడిపి రాష్ట్ర కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేయాలని ఈ సమవేశంలో జర్నలిస్టులు నిర్ణయించారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప, జిల్లా నాయకులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్, ఎం.వి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల నమోదులో గందరగోళం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : వరద బాధితుల నమోదులో గందరగోళం నెలకొందని, దీంతో వారు ఆందోళనతో సచివాలయాల వద్ద అధికారులను నిలదీస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు అన్నారు. బాధితుల నమోదులో లోపాలను సరిదిద్దాలి, మళ్లీ ఫిర్యాదులు స్వీకరించాలని, బాధితులందరికీ ఆర్థిక సహాయం పెంచాలని డిమాండ్ చేశారు. అజిత్ సింగ్ నగర్, సుందరయ్య నగర్, న్యూ రాజరాజేశ్వరి పేట, వాంబే కాలనీ తదితర ప్రాంతాల్లో గురువారం సిపిఎం నేతలు పర్యటించారు. వరద బాధితులను కలుసుకున్నారు. బాధితులు పలు సమస్యలను నేతల దష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయం అనేక మంది వరద బాధితులకు అందక గందరగోళం నెలకొంది. సచివాలయాల వద్ద పెద్దఎత్తున బాధితులు అధికారులను నిలదీస్తున్నారు. వారి నుండి సమాధానం కొరపడుతోంది. అయినా ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించే నాధుడు కనబడటం లేదు. ఈ అంశాలను ఆయా ప్రాంతాల్లోని వరద బాధితులు సిపిఎం నేతల దష్టికి వచ్చారు. అద్దెకు ఉన్నవారికి ఇల్లు మారిన సందర్భంలో మ్యాపింగ్ కాలేదని, పేర్లు నమోదు చేయలేదని, కింది అంతస్తుల్లో నివసిస్తుండగా పై అంతస్తులో నివసిస్తున్నట్టు నమోదు చేసి సహాయం రూ.10 వేలు మాత్రమే ఇచ్చారని వివరించారు. ఈ పర్యటనలో ఇంకా సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, నేతలు శివ, నిర్మల, శ్రీను, పీరు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే చేసి వరద బాధితులను గుర్తించాలి : సిపిఎం

ప్రజాశక్తి - విజయవాడ : వరద బాధితులను ఆదుకొనేందుకు ఆధార్ మ్యాపింగ్ ఆధారంగా కాకుండా ఇంటింటికీ సర్వే చేసి ప్రభుత్వ సహాయం అందించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన గురువారం విజయవాడ నార్త్ మండల తహశీల్దారుకు వినతిపత్రం పంపారు. వరద బాధితులను గుర్తించడంతో తీవ్ర జాప్యం జరిగిందని, బాధితుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్న నేపథ్యంలో వెంటనే ఇంటింటికీ సర్వే చేసి సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. అద్దెకుంటున్న వారు ఇళ్లు మారుతుంటారని, అలా మారిన వారిని గుర్తించలేదని పేర్కొన్నారు. ఇళ్లల్లో వరద నీరు తగ్గకపోవడంతో చాలా రోజులు బాధితులు ఇళ్లకు చేరలేదని, అలాంటి వారి సంఖ్య గణనీయంగా ఉందని, వారు సచివాలయాల చుట్టూ నమోదు చేసుకునేందుకు తిరుగుతున్నారని పేర్కొన్నారు. విధుల్లో ఉన్న పారిశుధ్య కార్మికుల పేర్లను బాధితుల జాబితాలో చేర్చలేదని పేర్కొన్నారు. అర్జీలు పెట్టుకునే తేదీలు, ప్రభుత్వం వారు ప్రకటించిన లబ్ధిదారులందరికీ సమాచారం అందలేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. అందువల్ల మిగిలిపోయిన బాధితులంతా అర్జీలు పెట్టుకునే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కొంత మంది బాధితులకు బ్యాంక్ అకౌంట్లో డబ్బులు పడినట్టుగా ఫోన్లో సమాచారం వచ్చిందని, కానీ చాలామందికి ఆ సమాచారం కూడా లేదని తెలిపారు.

వెంటనే ఇసుక రవాణాకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా బుకింగ్ చేసుకున్న వెంటనే సరైన రవాణాతో ఇసుక సరఫరా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.సజన ఆదేశించారు. ఇసుక రవాణా వాహనదారులతో పటిష్ట సమన్వయంతో వ్యవహరించాలన్నారు. నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉచిత ఇసుక విధానం అమలుపై గురువారం కలెక్టర్ జి.సజన.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనాతో కలిసి గనులు భూగర్భ, రవాణా, ఇసుక లారీల యజమానుల సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.

COURT NOTICE

IN THE COURT OF THE HON'BLE III ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION) ::GUNTUR

O.S. No. 380 / 2020

Between:
Uma Devi Arumalla. ...Plaintiff
And
M/S. IJM Lingamaneni Township Ltd, By Its Managing Director & Others. ...Dependents
To,
D-5:M/s. LEPL Projects Limited, Rep. by it's G.P A. Agent, DM Lingamanent Township Pyt, Ltd., (IM LEPL), by it's Authorised Representative, Manager (Admin),
D-6:M/s. LEPL Projects Limited, Rep. by its G.P A. Agent, DM Lingamanent Township Pvt. Ltd, (IM LEPL), by it's Authorised Representative, Manager (Accounts), Both are R/o.H.No.59-14-10, Ramachandra Nagar, Opp:Maris Stella, College, Vijayawada-520 008, Andhra Pradesh, India.

పై నెంబరు దావాలో 5 & 6వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియ పరచమని ఆర్డరువేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది:04-10-2024**న **ఉ.గం.10-30ని.**లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీపరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:04-10-2024.

వింత రవి సంజీవ రెడ్డి, కొండా శివా రెడ్డి,
వాది తరపు అడ్వకేట్స్, గుంటూరు. సెల్: 7013267626

మొదటిపేజీ తరువాయి

రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు దుర్మరణం

వస్తుండగా ముగ్గురిని మత్యువు కబళించింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మరణించగా, మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఇద్దరు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈసంఘటన కష్ణాజిల్లా గన్నవరంలో గురువారం తెల్లవారుజామున జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... బాపట్ల జిల్లా జె.పంగులూరు మండలం కోటపాడు గ్రామానికి చెందిన పల్లెపోగు ఆదాం భార్య ప్రేమమ్మ కేన్సర్ వ్యాధితో బాధపడుతోంది. ఈనెల 24వ తేదీన విశాఖపట్నంలోని హోమిబాబా కేన్సర్ ఆస్పత్రికి ఆదాం, ఆయన భార్య ప్రేమమ్మతోపాటు అల్లుడు మార్క్, చెల్లి మేరీ, సోదరుడు మురారీలతో కలిసి కారులో వెళ్లారు. అక్కడ వైద్య పరీక్షలు ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బుధవారం సాయంత్రం 6 సమయంలో విశాఖపట్నం నుండి బయలుదేరారు. ఆదాం కారు నడుపుతుండగా, పక్క సీటులో అల్లుడు మార్క్ కూర్చున్నాడు. గురువారం తెల్లవారు జామున 2.35 గంటల సమయంలో గన్నవరం పెట్రోల్ బంక్ వద్దకు రాగానే జాతీయ రహదారి పక్కన ఆగి ఉన్న లారీని వెనుక నుండి ఢీకొట్టారు. ఈ ఘటనలో లారీ వెనుక భాగం కింద నుండి కారు వెళ్లిపోయి నుజ్జునుజ్జయింది. ఈ ఘటనలో డ్రైవర్ ప్రక్క సీట్లో ఉన్న మార్క్ (25), వెనుక సీటు మధ్యలో కూర్చున్న మేరీ (38) అక్కడికక్కడే మతి చెందారు. ప్రేవమ్మ, ఆదాం, మురారికి తీవ్ర గాయాలు కావడంతో విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రేవమ్మ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. మార్క్‌కు భార్య, ఏడాది కుమారుడు ఉన్నారు. మేరీకి భర్త, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. క్షతగాత్రుడు మురారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గన్నవరం సిఐ బివి.శివ ప్రసాద్ పర్యవేక్షణలో ఎస్ఐ ప్రేమ్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. మతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ప్రభుత్వాస్పత్రి వద్ద విషాదఛాయలు

గన్నవరం ప్రభుత్వాస్పత్రి వద్ద మతుల బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. అనారోగ్యంతో ఉన్న మహిళ కుటుంబంలో ప్రమాదం మరింత విషాదాన్ని నింపింది. మతుల స్వగ్రామం కోటపాడు నుంచి అధిక సంఖ్యలో బంధువులు వచ్చారు. మతులను చూసి బోరున విలపించారు. చిన్న వయసులోనే మత్యువు ప్రమాద రూపంలో కబళించిందంటూ మార్క్ అన్న విలపించాడు. అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టారు.

గన్నవరంలో నిధులు దుర్వినియోగం

కార్యదర్శులు గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారని పంచాయతీరాజ్ కమిషనర్ కూడా వార్డు సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈనేపథ్యంలో డివిజనల్ పంచాయతీ అధికారి విచారణ నిర్వహించారు. ఈ విచారణలో గన్నవరం గ్రామ పంచాయతీ నిధులు సాధారణ నిధులు కోటీ 53 లక్షల 85 వేల పది రూపాయలు, 14వ ఆర్థిక సంఘ నిధులు 95,155 రూపాయలు, 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.3,32,507 మొత్తం వివిధ పద్దుల కింద ఖర్చు చేసిన మొత్తం రూ.1,58,12,672 దుర్వినియోగమైనట్లు నివేదిక సమర్పించారు. సదరు నివేదికపై జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గ్రామ పంచాయతీ సర్పంచ్, కార్యదర్శులు వివిధ పద్దుల క్రింద ఖర్చు చేసి దుర్వినియోగమైన నిధులు రూ.1,58,12,672 లకు సర్పంచ్, కార్యదర్శులను 1 :1 నిష్పత్తిలో సర్పంచ్ వాటా కింద రూ.79,06,336, కార్యదర్శి వాటా క్రింద రూ.79,06,336లకు బాధ్యులను చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పంచాయతీ నిధుల దుర్వినియోగం విషయమై సదరు గ్రామ పంచాయతీ నిధుల పరిరక్షణ నిమిత్తం సర్పంచ్ నిధులు డ్రా చేసే అధికారంపై ఆంక్షలు విధిస్తూ తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు గ్రామ పంచాయతీ సమర్పించే అన్ని చెక్కులు గుడివాడ డివిజనల్ పంచాయతీ అధికారి ప్రతి సంతకము (జాయింట్ సిగ్నేచర్)తో ఉత్తర్వులు ఇచ్చారు. రెండేళ్లు అవుతున్న ఇంతవరకు ఒక్క రూపాయి కూడా రికవరీ చేయలేదు. పంచాయతీ కార్యదర్శి వేరే చోటకు బదిలీ చేసి పోస్టింగ్ ఇవ్వడం గమనార్హం. పాలకవర్గ సభ్యులు మాత్రం ఉన్నతాధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

వైసిపి నేతల కుళ్లు రాజకీయాలను ప్రనజలు సహించరు

బయటపెడతామన్నారు. మచిలీపట్నంలో పేదలకు ఇళ్ల పట్టాల పేరుతో వందల కోట్ల విలువైన భూములను కొల్లగొట్టేందుకు చేసిన కుట్రలను కూడా తేలుస్తామన్నారు. మచిలీపట్నంలో చెరువు స్థలాల్ని కబ్జా చేసిన పేర్ని నానిని వదిలే ప్రశక్తే లేదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. నీటి వనరులను ఎవరు కూడా ఆక్రమించి ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదన్నారు. మచిలీపట్నంలోని 26 ఎకరాల మడుగు పోరంబోకు, స్మశాన భూములు, నీటి సంబంధమైన ప్రాంతాలను కబ్జా చేసి ఇళ్లు కట్టుకోవద్దని, పట్టాలు రావని తాము ఇదివరకే చెప్పామన్నారు. అయినప్పటికీ కొందరు గత ప్రభుత్వ హయాంలో అక్కడ ఇళ్లు నిర్మించుకున్నారన్నారు. అక్కడి వారందరికీ ఎన్నికల్లో చెప్పిన విధంగా ఇంటి నివేశన స్థలాలు కేటాయించి నాలుగు లక్షల రూపాయలతో ఇళ్లు కట్టుకునేందుకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

పాస్‌పోర్టు పోయినది

మైలవరం మండలం వెల్వడంగ్రామ నివాసి అయిన prattipati padma, w/o.Nagaraju. అనునేను ఈనెల 20వ తేదీన వెల్వడం నుండి ఆటోలో మైలవరం వెళుతుండగా **T7572438** నంబర్ గల పాస్‌పోర్టు పోయినది. ఎంత వెతికిన దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ఇట్లు
పి పద్మ, W/o నాగరాజు,
డోర్ నెంబర్ 10-70, వెల్వడం,
మైలవరం మండలం,
ఎన్టీఆర్ జిల్లా 521230.
సెల్ నెం. 8499025693.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISON), AVANIGADDA
E.P. NO. 34/2019 IN O.S. NO. 12/2012

Between :
Sri Subrahmanyeswara Swamy vari Temple, Mopidevi, rep by its E.O. and A.C. Mopidevi .... D.Hr
Vs
1) Nimmakuri Sarojanamma (died)
2) Nimmakuri Srinivasa Rao
3) Nimmakuri Sithamma @ Lakshmi Ramadevi
4) N.Manikyam @ Uma Devi .... J.Drs

To,
R4 : N.Manikyam @ Umadevi, W/o Nageswara Rao, Hindu, aged about 46 years, R/o Kondapalli Village, Ibrahimpatnam Mandal.

పై నెంబరు పిటీషన్‌లో 4వ రెస్పాండెంట్ / జెడిఆర్‌కు under Order 21 rule 22 నోటీసు నిమిత్తం ది. 30-9-2024 నాడు వాయిదా అయివున్నది. సదరు వాయిదా రోజున మీరు స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ పై తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో హాజరయి మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కోగలరు. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 30-9-2024
మొవ్వ,
ది.24-9-2024 ఇట్లు
సనకా రఘురామప్రసాద్, బి.కాం., బి.ఎల్.,
న్యాయవాది, అవనిగడ్డ.
సెల్ నెం : 99499 88835.

NOTICE

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P.NO. 1150 / 2023
IN
A.C.P. CV NO. 960 OF 2022

BETWEEN :
M/s. Indusind Bank Limited .... D.H.R.
AND
1. Challa Rajesh, S/o Yesu,
2. Machavarapu Ravi Kumar .... JDR

JDR No.2
Machavarapu Ravi Kumar,
S/o John,
F.No.:502, Sri Kesava Heights,
Pantakaluva Road, Patamata,
Vijayawada - 520 010.
... JDRS

Please take notice that in the above D.Hr.filed a E.P. against you, the same was posted for your appearance on 04-10-2024, if, you fail to appear in the above matter before the above said Hon'ble Court at 10-30 A.M. either in person or through your advocate. The E.P. will be decided in your absence and set-exparte.

(by order of the Hon'ble VII Addl. District Judge at Vijayawada)

Date of Hearing: 04-10-2024

B. BALA NAIK,
Advocate
Vijayawada - 2
Cell : 92476 32366

చెరువును తలపిస్తున్న పొలాలు

కన్నీరే మిగిలింది

- వరదలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగం
- ఎకరానికి రూ.20 వేల రూపాయలపైనే ఖర్చు
- నేటికీ ముంపులోనే పొలాలు
- నష్టపరిహారం పంపిణీలో పక్షపాతంపై రైతుల ఆవేదన

ప్రజాశక్తి - నందివాడ(గుడివాడ) : నందివాడ మండలం జనార్ధనపురం గ్రామంలోని రైతులకు వరద తీవ్రత వల్ల కన్నీరే మిగిల్చింది.కొన్ని చోట్ల పంట చేలల్లో ఇంకా నీరు తగ్గకుండా అలానే ఉంది. ప్రభుత్వం ఇచ్చే పంట నష్టపరిహారం ఏమేరకు సరిపోతుంది అనే ఆలోచనలో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఒక్కో రైతు ఎకరానికి రూ.17000లు నుంచి రూ.25000లు ఖర్చు చేశారు. కానీ ప్రభుత్వం మాత్రం ఎకరానికి పది వేల రూపాయలు మాత్రమే ఇస్తామంటోంది. రైతులు, కౌలు రైతులు సాగు చేయడానికి అప్పు తెచ్చి మరీ ఖర్చు చేశామంటున్నారు. ప్రభుత్వం అందించే పంట నష్టం నేరుగా రైతులకు వేస్తామని చెప్పడంతో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. బుడమేరు వరదలలో నష్టపోయిన రైతు, కౌలు రైతులను వరికి రూ.25000లు నష్టపరిహారం ఇవ్వాలని, అలాగే ప్రభుత్వం భూమి స్వభావంతో సంబంధం లేకుండా వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ చేసి అందరికీ నష్టపరిహారం ఇవ్వాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. మొత్తం పెట్టుబడులన్నీ పెట్టి కష్టపడి సాగు చేసి ఈ పంటలన్నీ కొద్ది రోజుల్లో చేతికి రాబోతున్న సమయంలో ఈ స్థితిలో బుడమేరులో వచ్చిన వరదలతో సన్న, చిన్న కారు, కౌలు రైతుల జీవితాలను అతలాకుతలం చేశాయి. ఆర్పి భూములనో, ఆన్లైన్లో ఎక్కలేదనో, ఇంకా ఇతర డాక్యుమెంట్స్ లేవని ఈ క్రాప్ చేయడంలోనూ, నష్టపరిహారాలు రాయటంలోనూ చాలా లోపాలు జరుగుతున్నాయి. ఒకవైపు ముఖ్యమం(, భూ యజమాని ఇష్టా ,ఇష్టాలతో సంబంధం లేకుండా ఈక్రాప్ చేస్తామని, పంట నష్ట పరిహారాలు కూడా కౌలు రైతులకే ఇస్తామని ఒకవైపు చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు భూ యజమాని ఇష్టాన్ని బట్టి ఈ క్రాప్ చేసి పంట నష్ట పరిహారాలు రాస్తున్నారని, ఇది చాలా అన్యాయం అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గండిపడినా అధికారులు పట్టించుకోవడం లేదు

మలిరెడ్డి రమణారెడ్డి

అరిపిరాల కాల్వకు గండి పడటం వల్ల పంట పొలా లు పూర్తిగా నీట మునిగాయి. కాల్వకు గండి పడితే సొంత ఖర్చు పెట్టి మరీ తడికలతో నీటిని ఆపుతున్నాం. ఎఇకి ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఇప్పుడు కూడా నీళ్ళు వస్తూనే ఉన్నాయి. కాల్వకు 3 సంవత్సరాల నుంచి షట్టర్లేదు. 20 ఎకరాలు కౌలుకు చేస్తున్నా. ఎకరానికి రూ.20వేలు పైనే ఖర్చు చేశాం.

ప్రభుత్వం ఆదుకోవాలి

పొదిలి వెంకటేశ్వరరావు

(కౌలు రైతు)

మురుగు కాలువ, బుడమేరు వలన 5.25 ఎకరాల పంట పూర్తిగా మునిగిపోయింది. మొత్తం 20 ఎకరాలు కౌలుకు చేస్తున్నా. ప్రభుత్వం ఆదుకోవాలి.

వరి పొలాలన్నీ మునిగాయి

కొండపల్లి రవికుమార్ రెడ్డి

గొడుగురాళ్ళదొడ్డిలో ఉన్న వంద ఎకరాలలో మెయిన్ నీళ్ళ కాలువ డ్రాప్‌ను చేపల చెరువు వాళ్ళు పగలగొట్టడం వల్ల పొలాలన్నీ మునిగిపోయాయి. చరిత్రలో ఇంతవరకు మునగలేదు. ఎకరానికి రూ.20 వేలు ఖర్చు చేశాను. అధికారులు పట్టించుకోవడం లేదు.

పొలం పనే జీవనాధారం

కర్రా చంటిబాబు

ఏడు ఎకరాలు కౌలుకు చేస్తున్నా. ఈ పొలమే మాకు జీవనాధారం. ఎకరానికి రూ.20వేలు ఖర్చు చేశా. ప్రభుత్వం రూ.10వేలు ఇచ్చినా ఇంకా రూ.10వేలు అప్పు అలాగే ఉంటుంది. ఏం చేయాలో పాలుపోవడం లేదు.

పోషక మాసోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండల కేంద్రమైన హనుమాన్ జంక్షన్ రైల్వే స్టేషన్ దగ్గర అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషక మాసోత్సవ వేడుకలు గన్నవరం ఐ.సి.డి.ఎస్, సూపర్వైజర్ కొండవీటి ధనలక్ష్మి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలలకు అన్న ప్రాసనలు, గర్భిణీలకు సీమంతాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరిపల్లి కమలా బాయ్, అంగన్వాడీ టీచర్లు సీతాకుమారి, ధనలక్ష్మి , లక్ష్మీ కుమారి, పున్నమ్మ, దుర్గ ,హెల్పర్లు, గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ బాలలు పాల్గొన్నారు.

మహిళలకు పలు కోర్సుల్లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-గన్నవరం : హెచ్‌సిఎల్ ఫౌండేషన్ సహకారంతో వాసవ్య మహిళా మండలి వారి ఆధ్వర్యంలో అమ్మ ప్రాజెక్టులో భాగంగా మహిళలకు పలు కోర్సుల్లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు వాసవ్య మహిళా మండలి ప్రతినిధి, అమ్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత రాణి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ కష్ణా జిల్లా, గన్నవరం మండలం, దావాజీగూడెం గ్రామంలోని సంస్థ కార్యాలయంలో మహిళలకు టైలరింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడింగ్, మగ్గం వర్క్ ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు, అలాగే ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ నగరం, బెంజ్ సర్కిల్ ప్రాంతంలోని వాసవ్య మహిళా మండలి కార్యాలయంలో పైకోర్సులతోపాటు బ్యూటీషియన్, ట్యాలి కోర్సుల్లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. అక్టోబర్ 1వ తేదీ నుంచి నూతన బ్యాచ్ మొదలవుతుందని, ఉ. 10 గంటల నుంచి సా. 4 గంటల వరకు, 3 నెలలపాటు శిక్షణనిస్తామని, కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు కోర్సు వివరాలకు ఈ ఫోన్ నెంబర్లకు 0866- 2470966, 7702737964, 83328 42084 సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలోవాసవ్య మహిళా మండలి ప్రతినిధి హాసిని, సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సాయం

గన్నవర మండలంలో...

అవనిగడ్డ మండలంలో..

ప్రజాశక్తి-గన్నవరం : విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి గన్నవరం స్రవంతి హైస్కూల్ ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకృష్ణ, ఉపాధ్యాయులు కలిసి సేకరించిన రెండు లక్షల చెక్కును గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రోత్సహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ రామకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు ఎంఎల్ఎ తెలిపారు.

వరద నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : వరదలలో తీవ్రంగా నష్టపోయిన మండల పరిధిలోని పాత ఎడ్ల లంక, పల్లెపాలెం గ్రామాలకు చెందిన నాలుగు వందల కుటుంబాల వారికి ఉయ్యూరు కు చెందిన రహబాత్ మినిస్ట్రీస్ సంస్థ నిత్యవసర సరుకులు అందజేశారు. గురువారం ఆ సంస్థ అధ్యక్షులు రెవరెండ్ మీసాల కాంతారావు, పాస్టర్లు ఎం రత్నరాజు, ఎం కరుణాకర్ ఆధ్వర్యంలో బియ్యం, కంది పప్పు, మంచినూనె, ఉల్లిపాయలు తదితర వస్తువులను పంపిణీ చేశారు. మునిపల్లి వెంకటేశ్వ రరావు, మాజీ సర్పంచ్ పితా వెంకటేశ్వరరావు, కన్నా నాగ బసవయ్య, రెహబాత్ సభ్యులు వల్లూరి ఇసాక్, పాల్గొన్నారు

వరద బాధితులకు వంటపాత్రలు పంపిణీ

ప్రజాశక్తి-పెదపారుపూడి : ఇటీవల బుడమేర వరదల్లో నష్టపోయిన పెదపారుపూడి మండలం మోపర్రు గ్రామం వాసులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం వంట పాత్రల కిట్లు, టార్పాలిన్ లు అందజేసింది. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ టి ఎస్ ఎస్ బాలాజీ, ట్రెజరర్ కొండపల్లి రాం బాలాజీ, సెక్రటరీ శంకర్ నాథ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో పట్టుబడిన వాహన చోరీల దొంగలు

వాహనాల దొంగలు అరెస్ట్

ప్రజాశక్తి- నందిగామ : గత కొంత కాలంగా నందిగామ పోలీస్ స్టేషన్ పరిదిలో దొంగతనాలకు పాల్పడుతున్న, చోరీ గ్యాంగ్‌ను గురువారం నందిగామ పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొంత కాలంగా నందిగామ పరిధిలో వాహనముల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురిని నందిగామ పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఒక 12 టైర్స లారీ, ఒక హీరో మోటార్ సైకిల్ , చోరీ నగదును స్వాధీనం చేసుకున్నారు. నందిగామ డివిఆర్. కాలనీ చెందిన కొమ్మూరు గోపి, నందిగామ నెహ్రు నగర్ చెందిన కొమ్మవరపు నవీన్ కుమార్, నందిగామ కాకాని నగర్ చెందిన రంప జాన్ లు 17వ తేదీన రాత్రి సమయంలో నందిగామ టౌన్, భారత్ టాకీస్ సెంటర్ లోని ఒక కడుతున్న బిల్డింగ్ కాంపౌండ్ గేటు తాళం పగల కొట్టి, అక్కడ ఉంచిన ఆయిల్ ట్యాంకర్ లారీ ను దొంగిలించారు. ఆయిల్ ట్యాంకర్ తీసుకోని వెళ్లి 18వ తేదీ రాత్రి తెలంగాణ రాష్ట్రం, మధిర దగ్గర లోని, ఎర్రుపాలెం గ్రామానికి వెళ్లి అక్కడ ప్రజలకు ఆయిల్ ట్యాంకర్ లారీ లో ఉన్న ఆయిల్ ను అమ్ముకున్నారు. అక్కడ స్థానిక ప్రజలకు ఆయిల్ ను ప్లాస్టిక్ బకెట్లలో లలో నింపి లీటర్ 50 /- రూపాయలు చెప్పున అమ్మారు. 23వ తేదీ రాత్రి నందిగామ దగ్గర లోని, మునగచెర్ల గ్రామము జాతీయ రహదారి ప్రక్కన గల ఆహా హెూటల్ వద్ద నిలబెట్ట బడిన ఒక టాటా లారీ ని మరలా దొంగతనంగా తీసుకోని వెళ్లి దానిలో ఉన్న పార్ట్స్ విడి విడి గా చేసి డిస్పోసల్ లో అమ్ముకుందాం అని తీసుకోని వెళ్ళారు. లారీని రికవరీ చేశారు. 16వ తేదీన నందిగామలోని, పాత బస్ స్టాండ్ వద్ద గల, కొండ హెూటల్ ముందు పెట్టిన హీరో స్ప్లెండర్ మోటార్ సైకిల్‌ను దొంగతనం చేశారు. సదరు మోటార్ సైకిల్ ను పోలీసులు రికవరీ చేశారు. నందిగామ ఎసిపి రవి కిరణ్, నందిగామ సిఐ వైవిఎల్ నాయుడు, ఎస్ఐ శాతకర్ణి సదరు ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు.

పేర్ని నాని దిష్టిబొమ్మ దహనం

ప్రజాశక్తి-కంకిపాడు : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి నాయకులు పేర్ని నాని వ్యాఖ్యలు నిరసనగా కంకిపాడు సెంటర్లో జనసేన నాయకులు పేర్ని నాని దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గం జనసేనా సమన్వయ కర్త ముప్పా రాజా, తెలుగు యువత కార్య దర్శి వెంకట్ బొర్రా, జనసే, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

హోండా షోరూంను సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9,10 వ తరగతి లో ఎలక్ట్రికల్ హార్డ్ వేర్ కోర్స్ చదువుతున్న విద్యార్థులు పారిశ్రామిక కంపెనీ సందర్శనలో భాగంగా గురువారం అవనిగడ్డలోని హెూండా షోరూంను సందర్శించారు. అండర్ ఎస్ఎస్ఎ లెర్నెంట్ స్కిల్ కంపెనీ వారు నిర్వహిస్తున్న పలు విధమైన స్కిల్ డెవలప్మెంట్ కోర్సులో భాగంగా హెూండా షోరూమ్‌ను సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి ఎన్ బి గోపాల్ ఆధ్వర్యంలో సంబంధిత ఒకేషనల్ కోర్స్ టీచర్స్ పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఎంప్లాయ్ రూల్స్ రెస్పాన్సి బుల్టి మెకానిజం గురించి అవగాహన ఏర్పరచుకున్నారు. ఒకేషనల్ కోర్స్ ఉపాధ్యాయులు ఎం సౌజన్య, ఏ రామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

దసరా సంబరం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

యువతలో సృజనాత్మక శక్తిని పెంపొందించడంతో పాటు సమాజం పట్ల అవగాహన పెంచేందుకు సేఫ్, ఎంబివికెతో పాటు పలు సంస్థలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'దసరా సాంస్కృతికోత్సవాలు' గురువారం విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. 'చెడును దనుమాడుదాం-మంచిని పెంచుదాం' అనే థీమ్‌తో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు కళాశాల విద్యార్థుల నుండి మంచి స్పందన లభించింది. ప్రారంభ సభ అనంతరం కావూరి సత్యవతి ఆధ్వర్యంలో 'మాలచ్చిమి' ఏకపాత్రాభినంతో కళారూపాలు ప్రారంభమయ్యాయి. శాస్త్రీయ, జానపద నృత్యంతో పాటు వెస్ట్రన్ డ్యాన్సులు, అభ్యుదయ, దేశభక్తి, జానపద పాటలకు నృత్యాలు చేశారు. వివిధ కళాశాలలు, పాఠశాలల నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలిరోజు జరిగిన పోటీలలో వివిధ విద్యా సంస్థల నుండి 550 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

మన సంస్కృతిని నేటి తరం తెలుసుకోవాలి

ఉత్సవాల ప్రారంభ సభలో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్, ప్రొఫెసర్ పి.ఉమామహేశ్వరి మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలకు ఎంతో గొప్ప విశిష్టత ఉందని, నేటి తరం యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం విద్యా రంగంలో అనేక మార్పులు తీసుకువచ్చి కొత్త కోర్సులను అందిస్తుందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దసరా సాంస్కృతికోత్సవాలు నిర్వహణా కమిటీ సభ్యులు కె.స్వరూపారాణి మాట్లాడుతూ పండుగల విశిష్టతలను మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియచేయాలనే ఉద్దేశంతోనే ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సిద్ధార్థ మహిళా కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. విజయలక్ష్మి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని కాబట్టి యువత చెడు మార్గాన్ని కాకుండా మంచి మార్గాన్ని ఎంచుకుని ముందుకు నడవాలన్నారు. సేఫ్ అధ్యక్షురాలు జి.జ్యోత్స్న మాట్లాడుతూ దసరా సాంస్కృతిక ఉత్సవాలు జూనియర్స్ విభాగంలో 7 నుండి 10వ తరగతి విద్యార్థులకు, సీనియర్స్ విభాగంలో కళాశాల విద్యార్థులకు, సూపర్ సీనియర్స్ విభాగంలో యువతకు వివిధ అంశాలలో పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత, దసరా సాంస్కృతికోత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు ప్రముఖ రచయిత్రి కావూరి సత్యవతి, కామేశ్వరి, ఎ.పూర్ణిమ, పి.వాణి పలువురు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న జానపద నృత్యాలు

దసరా సాంస్కృతిక ఉత్సవాలలో జానపద నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ వేషధారణలో చక్కని సందేశాత్మకంగా నృత్యాలను చేస్తూ యువతను ఉర్రూతలూగించారు. మన దేశ విశిష్టత పండుగలు వాటి విశిష్టతలు గురించి తెలియచేస్తూ దేశభక్తి గీతాలు జరిగాయి.

నేటి కార్యక్రమాలు

శుక్రవారం ఎంబి భవన్‌లో మథర్‌థెరిస్సా నర్సింగ్ కళాశాల విద్యార్థినులతో ఓనం కళారూపం, కావూరి సత్యవతి బృందం వనితా వైభవం సాహిత్య రూపకం, అనూష్యానాయుడు నాట్య తరంగిని కూచిపూడి డ్యాన్సులు ఉంటాయి. వీటితో పాటు లఘునాటికలు, స్పాట్ స్కిట్స్, వ్యక్తిత్వ పోటీ - వ్యక్తిగత పరిచయం, ముఖాభినయం, వాద ప్రతివాదన , వకృత్త్వంలో పోటీలు ఉంటాయి.

సిద్ధార్థ ఆడిటోరియంలో ముగింపు

మూడు రోజులు పాటు జరిగే దసరా సాంస్కృతికోత్సవాల్లో మూడో రోజు శనివారం సిద్ధార్థ ఆడిటోరియంలో జరుగనున్నాయి. 28వ తేదీ శనివారం ఉదయం సిద్ధార్థ ఆకాడమి ప్రాంగణంలో కోలాటం, ఫ్లాష్‌మాబ్, వీధి నాటికలు పోటీలు ఉటాయి. అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు బహుమతి ప్రదానోత్సవం, ముగింపు కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి గుమ్మడి సంధ్యారాణి, శాసన సభ్యులు గద్దె రామమోహన్ హాజరవుతారు.

సభలో మాట్లాడుతున్న సాంస్కృతికోత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు స్వరూపరాణి

కెఎంవి ప్రాజెక్ట్స్ రూ.కోటి విరాళం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

వరద బాధితులకు సహాయం అందించేందుకు కేఎంవీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. ఏపీ సీఎం సహాయ నిధికి ఒక కోటి రూపాయల విరాళాన్ని సంస్థ అందజేసింది. కేఎంవీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఎండీ కె.ఎం.వి. ప్రసాద్ రావు, డైరెక్టర్ పథ్వీరామ్ గురువారం నాడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. వరద బాధితుల సహాయార్థం భారీ మొత్తాన్ని విరాళంగా అందజేసిన కేఎంవీ సంస్థ ప్రతినిధులను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అభినందించారు. సర్వం కోల్పోయిన ప్రజల కష్టాలు తమ హదయాన్ని కలచివేశాయని, వారిని ఆదుకోవడం తమ కర్తవ్యంగా భావించి సహాయ చర్యలను చేపట్టామని కేఎంవీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఎండీ కె.ఎం.వి. ప్రసాద్‌రావు తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు బకాయిలు చెల్లించాలి : సిఐటియు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపల్ కార్మికులకు నాలుగు నెలల పెండింగ్ జీతాలు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం మున్సిపాలిటీ మచ్చర్ పాయింట్ వద్ద మున్సిపాలిటీ కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ జీతాలు నెలల పాటు లేకపోతే ఏవిధంగా మున్సిపల్ కార్మికులు జీవనం గడపాలో మున్సిపల్ అధికారులు చెప్పాలని, జీతాలు లేక అప్పులు పుట్టక ఇంటి అద్దెలు, కరెంట్ బిల్లులు, గ్యాస్, ఇంట్లో నిత్యావసర సరుకులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకొని మున్సిపల్ కార్మికులకు జీతాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్

ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు బి అప్పారావు, సెక్రటరీ జి సురేష్, నాయకులు దేవుళ్ళు, రమణ, నవీన్, లక్ష్మణరావు, మణికంఠ, శ్రీను, సూర్య లక్ష్మీ, నాగరత్నం, నాగమణి, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ధర్నా జయప్రదం కోరుతూ కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఈ నెల 30న

విజయవాడ ధర్నాచౌక్‌లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ టిపిఎస్ ప్రధాన గేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో గురువారం కరప్రతాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కె వాసుదేవన్ , ఎస్ పాపయ్య, పిఎన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీవితాలు మారడం లేదని ఎన్నికల వాగ్దానాల్లో కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ వర్కర్స్ నుంచి పర్మినెంట్ చేస్తామని హామీలు ఇస్తున్నారు తప్ప అమలు చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ శిక్షణ పరిశీలన

ప్రజాశక్తి-వీరులపాడు: జుజ్జూరులో కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా షేక్ చాంద్ బేగం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సరోజినీ, లక్ష్మీప్రసన్న, లక్ష్మి, సంధ్య, శ్రావణి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

సోనీ టెక్నోసాప్ 5జీ ఫోన్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఇంటెలిజెంట్ టెక్నాలజీ ప్రొవైడర్ అయిన సోనీ 48 మెగా ఫిక్సెల్‌తో ఏఐ కెమేరా టెక్నోసాప్ పేరుతో నూతన స్మార్ట్‌పోన్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సోనీ రీజనల్ ఇన్‌ఛార్జి కె.ప్రతాప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 5జీ టెక్నాలజీతో పాటు, 48 మెగా ఫిక్సెల్ ఏఐ కెమేరా, స్మూత్ 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్,ను అందిస్తుందన్నారు. అన్ని ఎలక్ట్రానిక్స్ షోరూమ్‌లతో పాటు సోనీ సెంటర్లలో కూడా లభ్యమవుతుందని తెలిపారు.

కోర్టెవా అగ్రిసైన్స్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రైతులకు ఉపయోగకరంగా ఉండే విధంగా కోర్టెవా సంస్థ ఆధ్వర్యంలో అగ్రిసైన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సంస్థ ఇన్‌ఛార్జి కె.సుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా రైతులకు ఉత్పాదకతను ఏవిధంగా పెంచుకోవచ్చును. ఏవిధంగా పంటకు కావాల్సిన ఆధునాతన పద్ధతులను గురించి ఎప్పటికపుడు సమర్ధవంతమైన సమాచారం ఇచ్చే విధంగా అగ్రిసైన్స్‌ను రూపొందించారన్నారు. ఉత్పాదకతను మెరుగుపరచే టెక్నిక్స్‌ను అందించడంతో పాటు ఆహార భద్రతను కూడా పెంచుతుందని తెలిపారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 5
శుక్రవారం 27 సెప్టెంబర్ 2024

చేనేతలకు వరద దెబ్బ

- 40 రోజులుగా ఆగిన పనులు
- మగ్గాల పరిశ్రమల్లోకి చేరిన నీరు
- ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని కార్మికులు వినతి



పరిశ్రమలోకి నీరు చేరడంతో సీసీ రోడ్లపై అరకొరగా పనులు చేస్తున్న కూలీలు

ఇటీవల, ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలు కారణంగా చేనేత కార్మిక పరిశ్రమలు మూతపడ్డాయి. ఫలితంగా వేలాదిమంది కూలీలకు పూట గడవని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికే ఆయా పరిశ్రమల యజమానుల వద్ద నుంచి ఇప్పటికే పరిమితికి నుంచి అప్పులు చేయడంతో దిక్కుతో స్థితిలో కార్మికులు జీవనాన్ని వెలబుచ్చుతున్నారు.

పట్టణ పరిధిలోని కట్లపల్లిలో ఖాళీ ప్రదేశాల్లో నీరు చేరిన దృశ్యం

ప్రజాశక్తి-పెడన : ఆగస్టు, సెప్టెంబరు మాసాలలో కురుస్తున్న అకాల వర్షాలు కారణంగా పట్టణ పరిధి లోని దాదాపు 1000 పైగా చేనేత, కలంకారి, స్క్రీన్ ప్రింటింగ్ పరిశ్రమలు మూతపడ్డాయి. పరిశ్రమల్లోకి వర్షం నీరు చేరడంతో పనులను నిలిపివేశారు. స్థానిక రామలక్ష్మి వివర్స్ కాలనీ, బ్రహ్మపురం, కొత్తపేట, తోటమూల, కట్లపల్లి పలు ప్రాంతాల్లో ఈ పరిశ్రమలు అధికంగా ఉన్నాయి. అయితే వీటినుంచి దాదాపు 5000 మంది పైగా జీవనోపాధి లభిస్తుంది. ఈ పరిశ్రమలకు పట్టణం నుంచి కాకుండా రూరల్ ప్రాంతాల నుంచి కూడా కూలీలు నిత్యం పనికి వస్తుంటారు. ఈ అకాల వర్షాలు వలన పరిశ్రమల్లోనూ, వాటికి అనుబంధమైన ఖాళీ ప్రదేశాలను వర్షాపు నీరు చేరడంతో సంబంధిత యజమానులు పనులను నిలిపివేశారు. దీంతో చేసేదిలేక కూలీల కుటుంబాలు అప్పులు ఊబిలో కూలిపోతున్నాయి. ఇప్పటికే 40 రోజులు పైగా అప్పులు తెచ్చుకుని రోజులను నెట్టుకొస్తున్నా మంటూ బోరుని విలపిస్తున్నారు. ఇలాగే మరి కొన్ని రోజులు జీవనం భారం అయిపోతుందని అంటూ వాపోతున్నారు. అరకొరగా సిసి రోడ్లపై చేనేతకు కావలసిన సరుల పనులను నిర్వహిస్తున్నారు. అది కూడా ఒక ప్రాంతంలో 15 నుంచి 20 మంది చేయాల్సి ఉండగా కేవలం ఇద్దరు ముగ్గురు మాత్రమే పని ఉంటుంది.

ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

మాడెం నాగార్జున కట్లపల్లి

గత 40 రోజులుగా పనులు లేవు. మరిన్ని రోజులు ఇలాగే కొనసాగితే పూటకడవడం కష్టమే. దీనిపై స్పందించి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆదుకోవాలి. నిత్యవసర వస్తువులైన అందించాలి.

ఇలాగే కొనసాగితే పస్తులే గతి

మేడక రామకృష్ణ, రామలక్ష్మి వీవర్స్ కాలనీ

అసలే అంతంత మాత్రంగా పరిశ్రమలలో పని చేసుకుంటూ జీవిస్తున్నాం. ఇప్పుడు ఈ అకాల వర్షాల వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. ఇప్పటికే అప్పుల్లో కూరుకుపోయాం. వ్యవసాయం మాదిరిగానే ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి.

వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ

బాధితులకు దుప్పట్లు, దోమతెరలు అందజేస్తున్న మండలి వెంకట్రామ్ ఎంపీపీ సుమతి దేవి ఐసీ ఈ ఏ ప్రతినిధులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల కష్ణానదికి వచ్చిన వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన మండల పరిధిలోని పాతఎడ్లలంక గ్రామ వరద బాధితులకు తిరువూరుకు చెందిన ఐసిఈఏ కంపెనీ దుప్పట్లు దోమతెరలు పంపిణీ చేశారు. గురువారం సాయంత్రం గ్రామ వద్ద జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం చేతుల మీదుగా రూ 4.5 లక్షల ఖరీదు చేసే దుప్పట్లు దోమతెరలు 1500 మంది వరద బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్రాం మాట్లాడుతూ ఐ సిఏ కంపెనీ సాయం అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఐసిఈఏ కంపెనీ ప్రతినిధి కె తారక రామారావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, గ్రామ సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం, పాలెపు వెంకటేశ్వరరావు, కొల్లూరి వాసు వడుగు రవికుమార్ పాల్గొన్నారు.

తపాలా శాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వాలు తపాలా శాఖ ద్వారా ప్రజలకు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని కాబట్టి వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక సూచించారు. గురువారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తపాలా శాఖ పథకాల మేళాను న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తపాలా శాఖ ద్వారా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు,మరియు ఇన్స్యూరెన్స్,వంటివి అమలు చేస్తుందని ప్రజలందరూ వీటిపై అవగాహన కలిగి ఉండి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పోస్టల్ సిబ్బందికి న్యాయ సలహాలు, సూచనలు, చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కె.వి రామకష్ణయ్య , బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, కె ఆదినారాయణ పోస్టల్ సూపర్డెంట్ మచిలీపట్నం డివిజన్ వారు,న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులు,తదితరులు పాల్గొన్నారు .

కెయులో ఎన్‌సిసి ఎంపికలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాల యంలోని ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఎన్‌సిసిలో చేరడానికి సంబంధించిన ఎంపిక ప్రక్రియను 16 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సన్నార్ సింగ్ పర్యవేక్షణలో నిర్వహించినట్లు విశ్వవిద్యాలయ ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ డా. డి.రామశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ ఎంపికలను విశ్వవిద్యాలయంలోని సుమారు 90 మంది హాజరు కాగా వారిలో 19 మంది బాలురు, 19 మంది బాలికలను తొలి జాబితాలో ఎంపిక చేశారు. మిగిలిన విద్యార్థులను రిజర్వ్ కోటాలో ఎంపిక గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌సిసిలో చేరే విద్యార్థినీ విద్యార్థులు చదువుతో పాటుగా వారికి నేషన్ బిల్డింగ్, క్రమశిక్షణ, నేషన్ ఇంటిగ్రేషన్ లతో పాటు 3 సంవత్సరాలు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చి భావిభారత పౌరులుగా తయారు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 16 ఆంధ్ర బెటాలియన్ ఆఫీసర్ తో పాటుగా విశ్వవిద్యాలయ అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆటల పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం : ఈనెల 27,28 తేదీల్లో బాలురు, బాలికలకు గన్నవరం కాన్వెన్సీ లెవెల్ స్కూల్ గేమ్స్ ఆటల పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) గన్నవరం క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తారని మండల కాన్వెన్సీ ఇంచార్జ్ సిహెచ్ చందు తెలిపారు. ఈ క్రీడలు 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు 17 సంవత్సరాల లోపు బాల బాలికలకు గన్నవరం, ఉంగుటూరు, బాబులపాడు మూడు మండలాల క్రీడాకారులకు నిర్వహిస్తారని ఇన్చార్జి వ్యాయామ ఉపాధ్యాయులు చందు తెలిపారు.



కొనకళ్లకు మంత్రి కొల్లు అభినందనలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కొనకళ్ళ నారాయణరావు పార్లమెంటు సభ్యులుగా రెండు పర్యాయాలు పనిచేసి రాష్ట్రానికి, జిల్లాకు మంచి గుర్తింపు తీసుకొచ్చారని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఆబ్కారి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం కొనకళ్ళ నారాయణరావును ఆర్టీసీ చైర్మన్ గా నియమించిన నేపథ్యంలో గురువారం మంత్రి నగరంలోని కొనకళ్ళ నారాయణరావు స్వగహానికి వెళ్లి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, స్థానిక ప్రముఖులు బండి రామకష్ణ, కొనకృను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



బదిలీ అయిన ఉద్యోగులను సత్కరిస్తున్న దృశ్యం

ఉద్యోగులకు సత్కారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో 11 సంవత్సరాలుగా డిప్యూటీ తహసీల్దారుగా పనిచేసిన సిహెచ్ కనకదుర్గ బదిలీ అయ్యారు. ఆమె ఉన్నత సేవలను అభినందిస్తూ గురువారం రాత్రి మండల వీఆర్వో సంఘం, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా కొన్ని నెలలపాటు బాధ్యతలు నిర్వహించిన మహమ్మద్ షకీలా బేగం కు సాధారణ బదిలీ అయ్యారు. ఇన్చార్జి తాసిల్దార్ కనకదుర్గకు, షకీలా బేగం ను పుష్పగుచ్చాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు వెంకన్న, ప్రకాష్, భాస్కర్ రావు, మల్లికార్జునరావు, రవి, శ్రీరామ మూర్తి, మండల వీఆర్ఏలు నాగరాజు, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : విజయవాడలోని ఎంఎక్స్ సూపర్ స్పెషాలిటీ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో అవనిగడ్డ ఎస్వీఎల్ క్రాంతి కళాశాల విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. గురువారం కళాశాల వద్ద జరిగిన కార్యక్రమంలో వైద్యశాల డాక్టర్ జగదీష్ సిబ్బంది పాల్గొని 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల క్రైమ్ బ్యూరో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పురాణం పద్మజ పాల్గొని విద్యార్థులకు వ్యక్తిత్వంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.బి రాజేంద్రప్రసాద్ అధ్యాపకులు పాల్గొన్నారు.

కొలికపూడి ప్రవర్తనతో టిడిపికి తీవ్ర నష్టం : తుమ్మలపల్లి

ప్రజాశక్తి-తిరువూరు: ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ప్రవర్తన వల్ల పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని, తిరువూరు నియోజకవర్గంలో కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని, ఇన్‌ఛార్జ్‌ను నియమించాలని టిడిపి నాయకుడు, చిట్టేల గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలకు అవమానం చెంది బుధవారం ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన శ్రీనివాసరావు భార్య కవిత విజయవాడలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. గురువారం ఆమెను విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, టిడిపి జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్, రాష్ట్ర నాయకులు శావల దేవదత్తు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు విలేకర్లతో మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రవర్తనపై పార్టీ ఐవిఆర్‌ఎస్ ద్వారా సర్వే చేస్తుందన్నారు. టిడిపి నుండి తనను సస్పెండ్ చేసే అధికారం ఎమ్మెల్యేకు లేదని, తాను 30 సంవత్సరాలు నుండి పార్టీలో ఉంటున్నానని, మూడు నెలల క్రితం వచ్చిన ఎమ్మెల్యేకు పార్టీ సభ్యత్వమేలేదని పేర్కొన్నారు.

మంగళగిరికి ర్యాలీగా సామినేని

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను గురువారం జగ్గయ్యపేట నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, జగ్గయ్యపేట పట్టణం నుండి భారీగా కార్ల ర్యాలీతో మంగళగిరి జనసేన కార్యాలయం వద్దకు వెళ్లి జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా ఉదయభానుకు పవన్ కళ్యాణ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో బియ్యం, నూనె, దుప్పట్లు పంపిణీ చేశారు. ఇటీవల వరదలు వచ్చిన కారణంగా అధికారుల అలసత్వంతో వరద నష్ట నమోదులో ఆలస్యం జరగడం వల్ల ప్రభుత్వం నుండి నిత్యవసర సరుకులు అందలేదు. దీంతో స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య సహకారంతో దాతల వితరణతో కాలనీవాసులకు బియ్యం, నూనె, దుప్పట్లు శ్రీరామ్ ధనుంజయ చినబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పేరం సైదేశ్వరరావు, మైనేని రాధా తదితరులు పాల్గొన్నారు.

మెప్మా మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలో గురువారం మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్‌ను మెప్మా మహిళలు ప్రారంభించారు.

నూతనంగా ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ స్టాల్ ను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేతుల మీదుగా కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, కూటమినేతలు పాల్గొన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు.

తిరుమలగిరి హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామములోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీలను 4 నెలల తరువాత గురువారం జగ్గయ్యపేట గ్రూపు దేవాలయముల కార్యనిర్వహణాధికారి సిహెచ్.జయప్రకాశ్‌బాబు సమక్షంలో లెక్కించారు. హుండీల ద్వారా రూ.23,98,978, శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము హుండి ద్వారా రూ.31973, అన్నదానం హుండి ద్వారా రూ.33,955 కలిపి మొత్తం రూ.24,64,906 నగదు వచ్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ వరప్రసాద్ పాల్గొన్నారు.

అక్రమ తొలగింపులపై మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ రెవిన్యూ డివిజన్ పరిధిలో మధ్యాహ్న భోజనం ఏజెన్సీ కార్మికులు. హెల్పర్లు శానిటైజర్ వర్కర్స్ నైట్ వాచ్మెన్లు అక్రమ తొలగింపును నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నందిగామ ఆర్డీవో కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులను అక్రమ తొలగింపులు ఆపాలని, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎంఈఓ, హెచ్.ఎంలు రాజకీయ వేధింపులకు లొంగద్దని ఎటువంటి నోటీసులు గాని ఏ కారణంతో తీసేస్తున్నామని గాని చెప్పకుండా, ఈరోజు విధులకెళ్తే మీరు రావద్దు వేరే వాళ్ళని తీసుకున్నాం అని బయటికి నెట్టేశారని, గేటుకి తాళాలు వేశారని మండి పడ్డారు. ప్రభుత్వం బిల్లులు పెండింగ్ లో ఉంచిన అప్పులు తీసుకొచ్చి మరి పిల్లలకి మంచి భోజనం వండి పెడుతున్నారు.ఈ పని చేసిన అంతా దళితులే అని అన్నారు. వారిని వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే జిల్లావ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయక్, హుస్సేన్, దామోదర్, మధ్యాహ్నం భోజనం వర్కర్ యూనియన్ నాయకులు వేల్పుల ఏసోబు, కళావతి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత : యుటిఎఫ్

ప్రజాశక్తి-నందిగామ: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. కుంచం లక్ష్మీ నరసమ్మ చారిటబుల్ ట్రస్ట్, యుటిఎఫ్, సిఐటియు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నందిగామ గాంధీ సెంటర్ లో ప్రజలకు ఉచితంగా మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని కోరారు. ప్లాస్టిక్ భూతం నిషేధించాలని, వాతావరణం పరిరక్షణ కోసం మొక్కలు సంరక్షణ అవసరమన్నారు.యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కుంచం లక్ష్మీ నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి బొద్దుకోలు రమణయ్య, నాయకులు మహేశ్వర వెంకటేశ్వరరావు, మండల అద్యక్షుడు బెనర్జీ,

సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు సయ్యద్ ఖాసిం, ఎస్ఎఫ్ఐ నాయకులు గోపినాయక్ పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి : మొండితోక

ప్రజాశక్తి-నందిగామ: వరదలలో నష్టపోయిన వారిని, వివక్ష లేకుండా ప్రభుత్వం ఆదుకోవాలని నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహనరావు అన్నారు. ఇటీవల వరదలకు ముంపు కి గురైన ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ గ్రామాల, నందిగామ పట్టణంలోని 7వ వార్డు నాయకులు ప్రజాప్రతినిధుల తో కలసి ఆర్డీవో రవీంద్రకు మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలు వరదలు కారణంగా ముంపు గురై ఇల్లు దెబ్బతిని గృహఉపయోగ వస్తువులు నష్టపోయి బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు స్పందించకపోవడం శోచనీయమన్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో ఆయా గ్రామాలు నివాస గృహాలు వరద ముప్పుకు గురయ్యాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలలో వరద బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దేవేందర్ రెడ్డి, మస్తాన్, బాబు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

చట్టాల పట్ల అవగాహన అవసరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అడిషనల్ జూనియర్స్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ ఎం శోభారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ దిశగా విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పట్ల అవగాహన, లీగల్ సర్వీసెస్ యొక్క ప్రాముఖ్యత, లోక్ అదాలత్ యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు ర్యాగింగ్ చేయడం వలన జరుగు నష్టాలు, ర్యాగింగ్ చేసిన వారికి ఏ విధమైనటువంటి పరమైన శిక్ష ఉన్నవో తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాక సుందర్రావు, బార్ అసోసియేషన్ కోశాధికారి ఎంబి ఆంజనేయులు, బార్ మెంబర్ వాసవి, నరసింహారావు, ప్రిన్సిపాల్ జి సురేష్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మెస్ బిల్లులు చెల్లించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నందిగామ: సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు తక్షణమే మెస్ బిల్లులు చెల్లించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నందిగామ బిసి, ఎస్సి హాస్టల్ విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. మెస్ బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని హాస్టల్ విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. హాస్టల్ వార్డెన్, ప్రభుత్వం హాస్టల్ కు నిధులు ఇవ్వకపోవడం వల్ల సొంత డబ్బులతో నిర్వహణ చేస్తున్నామని వార్డెన్ వాపోయారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్,కాస్మొటిక్ చార్జీలు నెలకి మూడు వేల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. కాలేజీ హాస్టల్స్ కు సొంత భవనాలు వెంటనే నిర్మించాలని,

నాడు - నేడు ద్వారా హాస్టల్ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేష్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

ఐఐహెచ్ వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్‌టెన్షన్ (ఐఐహెచ్) ను అర్థం చేసుకోవడానికి, అవగాహన కోసం నగరంలోని కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో వ్యాధిపై పూర్తి వివరాలతో గురువారం వైద్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎల్వీపీఈఐ వైద్యులు మాట్లాడుతూ ఐఐహెచ్ ముఖ్యంగా గర్భధారణ వయసు (సాధారణంగా 20-50 సంవత్సరాల వయస్సు) ఉన్న స్త్రీలలో, ఊబకాయం, కంటినరం సమస్యలు ఉన్న వ్యక్తులలో ఉంటుందన్నారు. స్టెరాయిడ్స్, విటమిన్ ఎ సప్లిమెంట్లు, నోటిద్వారా తీసుకునే గర్భనిరోధక మాత్రలు, దీర్ఘకాలం పనిచేసే టెట్రాసైక్లిన్ (యాంటీబయాటిక్స్) అధిక ఉపయోగం, ఊబకాయ ప్రాబల్యం, వీటితో పాటు ఉండే రక్తహీనత పోలిసిస్టిక్ ఒవేరియన్ వ్యాధి ఇవన్నీ ఐఐహెచ్ కేసుల సంఖ్య పెరుగుదలకు కారణమవుతున్నాయన్నారు. ఇది కళ్ళను, మెదడును ప్రభావితం చేస్తుందని, ఐఐహెచ్ తీవ్రమైన తలనొప్పులు చెదిరిన దృష్టి, ద్వంద్వ దృష్టి, తాత్కాలిక దృష్టి అస్పష్టతలు, టిన్నిటస్ లక్షణాలు ఉంటాయన్నారు.

రోడ్లకు మరమ్మతులు

ప్రజాశక్తి-తిరువూరు: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని ఆంజనేయపురం గ్రామంలో దెబ్బతిన్న ఆర్ అండ్ బి రహదారికి సర్పంచ్ మామిడి కుటుంబరావు మరమ్మత్తులు చేయించారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వానలకు రహదా రిపై పెద్దపెద్ద గోతులు ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా మారడంతో గుంటలను సన్న కంకర తో పూడ్చి, తాత్కాలికంగా మరమ్మత్తులు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తేనె నరేంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అభిషేక్, గ్రామ పెద్దలు వల్లేబోయిన మారయ్య, వేట జమలయ్య, షేక్ సైదులు, అల్లడి గోపి, గుంజి కష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-విస్సన్నపేట: విసన్నపేట మండలం నరసాపురం గ్రామం గురుకుల పాఠశాలలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరువూరు జడ్జ్ ఏ సింధూర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోక్సో చట్టం యొక్క విధి విధానాలు నియమ నిబంధన గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఆడపిల్లలకు ఇంట్లో గాని బయట గాని ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినట్లయితే తల్లిదండ్రులకు లేదా స్కూల్ నందు ఉపాధ్యాయులకు గాని లేదా ఎవరైనా పెద్దలకు వెంటనే తెలియపరచాలని దేనికి ఎవరికి భయపడకూడదని తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్యామలాదేవి ఎస్ఎస్సి చైర్మన్ సరస్వతి సీనియర్ న్యాయవాది జనార్ధన్ రావు, సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు గుడ్ నైట్ సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలో స్వర కెఎంఆర్ యూనివర్సల్ ఆసుపత్రి లో ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య గురువారం ప్రారంభించారు. స్వర కెఎంఆర్ యూనివర్సల్ ఆస్పత్రి విభాగం ఆధ్వర్యంలో నూతనంగా మోకాళ్ళ మార్పిడి, హృదయ వ్యాధుల ఉచిత అవగాహన వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేంద్ర, కౌన్సిలర్ శాఖమూరి స్వర్ణలత, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఏచూరి రాము, కార్యదర్శి కాసర్ల శ్రీనివాసరావు, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర జాతీయ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి : సిపిఎం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావుకు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జాతీయోద్యమస్ఫూర్తితో మచిలీపట్నంలో నెలకొల్పబడిన ఆంధ్ర జాతీయ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేలా ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సిపిఎం మచిలీపట్నం కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాస రావుకు వినతిపత్రం అందజేశారు. కళాశాల చైర్మన్‌గా ఉన్న కె.హనుమంతరావును పదవి నుండి తప్పించాలని, అలాగే కళాశాలను అడ్డం పెట్టుకొని ఆయన చేసిన అక్రమాలపై విచారణ నిర్వహించేలా ముఖ్యమంత్రితో మాట్లాడాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. ఎంతో చరిత్ర ఉన్న ఈ జాతీయ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నూతన కోర్సులు ప్రవేశపెట్టి విద్యార్థులకు అందుబాటులో తీసుకువచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ఇప్పటికే మంత్రి కొల్లు రవీంద్ర దష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన సానుకూలంగా స్పందించారని త్వరలో కమిటీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం నాయకులు కొడాలి.శర్మ, సి హెచ్.రాజేష్, ఎం.పోలి నాయుడు, ఎం డి.యునస్,ఆనంద్ బెనర్జీ, కొడాలి సుజాత, బి.భవాని, సిహెచ్ సుజాత లు తదితరులు ఉన్నారు.

అన్నక్యాంటీన్‌లో అన్నదానం

ప్రజాశక్తి-గుడివాడ : ప్రముఖ సాహితీవేత్త కొడాలి సోమసుందర్రావు, విజయలక్ష్మి దంపతుల కుమారుడు సాయికష్ణ పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం ఫ్రెండ్స్ ప్రోగ్రెస్ ఫ్రెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడివాడ ఏజికె సెంటర్లోని అన్నా క్యాంటీన్లో పేదలకు అన్నదానం నిర్వహించారు. పుట్టినరోజులు పేరుతో ఆడంబరాలకు పోకుండా కొడాలి సాయికష్ణ కుటుంబ సభ్యులు డిఆర్‌బి ప్రసాద్, సీతామహాలక్ష్మి దంపతులు పేదలకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని ఫ్రెండ్స్ ప్రోగ్రెస్ ఫ్రంట్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో బివివి భానుచందర్, నవభారత్ ఖాది స్టోర్ అధినేత గఫార్, గాదె మోహన్‌బాబు, చుండి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం అరిసేపల్లి పంచాయితీ చిట్టిపాలెం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న హిందీ మాస్టారు సయ్యద్ సలార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు పొందిన సందర్భంగా, టెన్త్ క్లాస్ 2024లో హిందీ సబ్జెక్టులో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు గురువారం సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మిర్జా రియాజ్ హుసైన్, అలీ అబ్బాస్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయుని అనిత, పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బారావు, అశోక్, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

బొడ్డపాడులో 'స్వచ్ఛతా హి సేవ'

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని బొడ్డపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం స్వచ్ఛతా హీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రపంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ మూడే శివ శంకర్ రావు పాల్గొన్నారు. స్వచ్ఛత పరిశుభ్రత గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారని, భావితరాలు సక్రమమైన వాతావరణంలో ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్యశాఖ సిబ్బంది ,గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాటర్ ట్యాంక్ వద్ద పరిశుభ్రం చేశారు.

పరిసరాలు శుభ్రం చేస్తున్న దృశ్యం

కొమ్మినేని నర్సయ్య విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-కంచికచర్ల: గని ఆత్కూరు మాజీ సర్పంచ్, సీనియర్ టిడిపి నాయకులు కొమ్మినేని నర్సయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి, జిల్లా టిడిపి అద్యక్షుడు నెట్టెం రఘురాం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నరసయ్య లేని లోటు టిడిపికి తీర్చలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, ఉప సర్పంచ్ మూరకొండ ఏడుకొండలు, ఎంపిటిసి వెంపరాల వెంకటేశ్వరరావు, నాయకులు పొన్నం రవి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



విగ్రహావిష్కరణలో పాల్గొన్న నాయకులు

మండల స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన బాలికలు

ముగిసిన ఎసిఎఫ్ క్రీడా పోటీలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మూడురోజులుగా జరిగిన మండల స్థాయి స్కూలేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బాల బాలికల క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, యోగా, చెస్ అంశాల్లో అండర్ -14, అండర్ -17 బాల బాలికల ఎంపికలు నిర్వహించారు. మండలస్థాయిలో ఎంపికైన బాలబాలికలు త్వరలో జరుగునున్న నియోజకవర్గ స్థాయి ఎసిఎఫ్ పోటీలలో మండలం తరపున పాల్గొంటారని స్పోర్ట్స్ ఇన్చార్జ్ జీవీ రమణ తెలిపారు. ఎంఈవో బి. సుధారాణి, పాఠశాల హెచ్ఎం కె. జ్యోత్స్నదేవి, వ్యాయమ ఉపాధ్యాయులు పర్యవే క్షించారు.

'స్వచ్ఛతా హి సేవ' కళా జాతర

ప్రజాశక్తి-పెదపారుపూడి : స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంట్రప్రగడ, దోసపాడు, యలమర్రు గ్రామాల లో కళాజాతర కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు జరిగిందని కళాకారుల బందం ఎడవల్లి వీరయ్య, రవితేజ లు తెలిపారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత, మొక్కలు నాటడం, ఎలక్ట్రానిక్ వేస్ట్, ప్లాస్టిక్ వాడకం నిషేధం తదితర అంశాలపై కళారూపంలో ప్రజలకు వివరించినట్లు ఆయన తెలిపారు.

క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : 68 వ పాఠశాల క్రీడా సమాఖ్య కృష్ణా జిల్లా, గన్నవరం మండలం నుండి ఉత్తమ క్రీడాకారులుగా 33 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఇన్చార్జి హెచ్ఎం ఉమాదేవి తెలిపారు.వీరు నియోజక వర్గ స్థాయి పోటీలకు వెళ్తారన్నారు. అలాగే జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి కి ఇద్దరు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ నెల 23,24 తేదీలో గన్నవరం లో పాఠశాల క్రీడా సమాఖ్య పోటీలు జరిగినట్లు ఆమె తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్ లను ఉమా దేవి తో పాటు ఉపాధ్యాయ, ఉపాధ్యేతర సిబ్బంది అభినందించారు.

యాక్షన్ ప్లాన్ తయారు చేయండి

ప్రజాశక్తి-గంపలగూడెం: అన్ని గ్రామ పంచాయతీల్లో కార్యదర్శిలు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని గంపలగూడెం ఎంపీడీవో ఎం చెన్నయ్య తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేర గురువారం అన్ని గ్రామ పంచాయతీల్లో సామూహిక తీర్మానాల కార్యక్రమం జరిగింది. పలుచోట్ల పాల్గొన్న చెన్నయ్య మాట్లాడుతూ స్వర్ణాంధ్ర (విజన్) 20-47 లక్ష్యాల సాధనకై యాక్షన్ ప్లాన్ చేయాలన్నారు. నిర్దేశిత ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగాలని అందులో భాగమే ప్రజల సమక్షంలో సామూహిక తీర్మానాలుగా వివరించారు. ఈ సందర్భంగా సంబంధిత కరపత్రాలను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు, కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

'ఇది మంచి ప్రభుత్వం'లో సమస్యల వెల్లువ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మండలంలోని కౌతరం ఒక వార్డులో నీటి కుళాయిలు లేక తీవ్రం ఇబ్బందులు పడుతున్నామని, తమ ఇళ్లకు నీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని స్థానికులు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకొచ్చారు. అలాగే కౌతరం కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హైస్కూల్లో నూతనంగా ఇంటర్మీడియట్ కోర్సులు ఏర్పాటు చేశారని దానికి ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు తెలిపారు. దీనిపై రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారానికి కషి చేస్తానని తెలిపారు.**ప్రజాశక్తి-పెదన :** మండల పరిధిలోని బల్లిపర్రు, నడుపూరు, కూడూరు గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జోగి వెంకటరమణ, చీర్ల అనూష కష్ణ, బొడ్డు చిన్న బాబు ఆయా పంచాయతిల కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గురువారం విజయవాడ రూరల్ గ్రామాలు అయిన పాతపాడు , నైనవరం , అంబాపురం గ్రామాల్లో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు మండల పార్టీ అధ్యక్షులు గొడ్డళ్ల చిన రామారావు, పాతపాడు సర్పంచ్ సుజాతా, నైనవరం సర్పంచ్ లావు కోటయ్య , అంబా పురం సర్పంచ్ సీతయ్య , సాగు నీటి వినియోగదారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ గోపాలకష్ణ పాల్గొన్నారు . **ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఇది మంచి ప్రభుత్వం గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఎంపీపీ రావి దుర్గావాణి, మాజీ సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** మండలంలోని చినఓగిరాలలో సర్పంచ్ యెనిగళ్ల శిరీష అధ్యక్షతన గురువారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పాల్గొనిప్రసంగించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులలో రాష్ట్రంలో పాలన గాడిలో పెట్టి సూపర్ సిక్సో పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీలు అమలుచేస్తున్నారన్నారు. తహసీల్దార్ సురేశ్ కుమార్, మండల పార్టీ అధ్య క్షుడు యెనిగళ్ల కుటుంబరావు, ఎంపీటీసీ చూకూరి ప్రసాద్, గ్రామపార్టీ అధ్యక్షుడు రామకష్ణ, మాజీ సర్పంచ్ నాగభూషణరావు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు మండలంలో సమస్యలు విన్నవిస్తున్న దృశ్యం

ఉయ్యూరు మండలంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ బోడే ప్రసాద్

వరద బాధితులకు పరిహారం పెంచాలి : సిఐటియు

ప్రజాశక్తి-విజయవాడ: వరద బాధితులకు ప్రభుత్వం ఇచ్చిన పరిహారం ఏ మాత్రం సరిపోదని పరిహారాన్ని పెంచాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు కోరారు. విజయవాడ సింగ్‌నగర్ ప్రాంతంలోని ఎల్‌బిఎస్ నగర్‌లో సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు అన్నదాన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీనిని ప్రారంభించిన ఉమామహేశ్వరరావు మాట్లాడుత .ఈ నెల 1వ తేదీన వచ్చిన అకాల వరదల వలన వరద బాధితులు పలురూపాల్లో తీవ్రంగా నష్టపోయారని, వారిని ఆదుకోవడానికి సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సింగ్‌నగర్ ప్రాంతంలోని ఎల్‌బిఎస్ నగర్‌లో అన్నదానం కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. వరదలు వచ్చి 25 రోజులు దాటినా ప్రజలు ఆహారం కోసం క్యూలో నిలబడుతున్నారంటేనే ప్రభుత్వం ఏ విధంగా వారిని ఆదుకుందో అర్ధమవుతుందన్నారు. ఇప్పటికీ వండుకోవడానికి సరైన సరుకులు, పాత్రలు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. నష్టపోయిన ప్రజలు కోలుకునేంత వరకు అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన బాద్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే అటువంటి చర్యలకు పూనుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి అజయ్‌కుమార్, కోశాధికారి కెఆర్‌కె మూర్తి, రాష్ట్ర కార్యదర్శులు కె ఉమామహేశ్వరరావు, డి రమాదేవి, రాష్ట్ర నాయకులు వివిఎల్ నర్సింహులు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సెంట్రల్ సిటీ నాయకులు కె దుర్గారావు, టి ప్రవీణ్, సిహెచ్ శ్రీను, రమణ, పీరు సాహేబ్, అప్పన్న పాల్గొన్నారు.

అన్నదాన కేంద్రం వద్ద బారులు తీరిన బాధితులు

రాళ్లచెరువు గండిని పునరుద్ధరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-గంపలగూడెం: వినగడప గ్రామ పరిధిలో ఉన్న రాళ్లచెరువు ఇటీవల వరదలకు తెగిపోయింది. ఈ చెరువు కట్టను సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఈ చెరువు కట్టను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్, మండల కార్యదర్శి గువ్వల సీతారాంరెడ్డి, మద్దిరెడ్డి వెంకటరెడ్డి, మల్లవరపు కుటుంబరావు, గుంటుపల్లి వీరభద్రం పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు నారాయణ విద్యార్థులు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండలం కేంద్రంలో గల నారాయణ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఉయ్యూరు రాధా కృష్ణారెడ్డి తెలిపారు. మైలవరం ఎల్ హెచ్ ఆర్ హైస్కూల్ నందు జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి సీనియర్ వాల్ పోటీలో ఎం.రంజిత్ నాయక్, వి వరుణ్, సీనియర్ కబడ్డీ పోటీలకు వి వరుణ్, జూనియర్ వాలీబాల్ పోటీలకు సి హెచ్ ధీక్షిత్, సి హెచ్ రంజిత్, జూనియర్ విభాగంలో కబడ్డీ కి కె హేమ ఉపేంద్ర ఎంపికైనట్లు ఆయన తెలిపారు. వీటిని పిఇటి ఎ రాంబాబు, పాఠశాల సిబ్బంది తదితరులు అభినందించారు.

పంట కుళ్లినా నమోదు చేయలేదు : నర్సారెడ్డి

ప్రజాశక్తి-మైలవరం: ఇటీవల కురిసిన వర్షాలకు పెసర పంట కుళ్ళిపోయిన అధికారులు పంట నష్టపరిహారం కింద నమోదు చేయలేదని మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన రైతు వజ్రాల నర్సారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో 200 వందల ఎకరాలకు పైగానే రైతులు పెసర పంట వేశారని పెసరతోపాటు మినుము కూడా పూర్తిగా నీట మునగటంతో పెసర, మినుము పంట పూర్తిగా కుళ్ళిపోయిందని, పేర్కొన్నారు. కానీ అధికారులు మాత్రం ఎన్యుమరేషన్ కింద ఒక ఎకరం కూడా రాయలేదని, అధికారుల దష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేదన్నారు. కొంతమంది అధికార పార్టీ నాయకులు ఒత్తిడి వల్లే కొత్తగూడెం గ్రామంలో ఏ ఒక్కరికి నష్టపరిహారం అందలేదని ఆరోపించారు. అధికారులు స్పందించి నష్టపోయిన రైతుకు న్యాయం చేయాలని కోరారు.

కాణిపాకం వినాయకునికి పట్టు వస్త్రాలు సమర్పణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: బ్రహ్మోత్సవాల సందర్భంగా కాణిపాకం వినాయక స్వామివారికి దుర్గగుడి నుండి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా గురువారం దుర్గగుడి అధికారులు ఏఈఓ బి. వెంకట్ రెడ్డి మరియు వైదిక కమిటీ సభ్యులు కాణిపాక వరసిద్ధి వినాయక స్వామీ వారి దేవస్థానం చేరుకోగా కాణిపాకం ఆలయ ఈవో గురుప్రసాద్ ఆలయ మర్యాదలతో మేళ తాళాల నడుమ స్వాగతం పలికారు. అనంతరం వీరు వినాయక స్వామివారిని దర్శించుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. దుర్గగుడి సిబ్బందికి కాణిపాకం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఈవో గురుప్రసాద్ స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు.

ప్రింటింగ్ కార్మికులకు సాయం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: వరదల్లో నష్టపోయిన 200 మంది ప్రింటింగ్ వర్కర్ల కుటుంబాలకు విజయవాడ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, దుప్పట్లు, రగ్గులు, దోమతెరలు, స్టీలు సామాగ్రి, సబ్బులూ, పచ్చళ్ళు తదితర వస్తువులతో కూడిన కిట్లు చుట్టుగుంటలోని ఈస్ట్ లయన్స్ క్లబ్ హాల్‌లో అందజేశారు. వరద ముంపుకు గురయిన సింగ్ నగర్, రాజరాజేశ్వరిపేట, వాంబే కాలనీ, జక్కంపూడి, కబేళ ప్రాంతాలలో నివాసం ఉంటున్న వరద బాధిత ప్రింటింగ్ కార్మికుల కుటుంబాలను, చిన్న ప్రెస్‌లను గుర్తించి వారికి వస్తువులు, ప్రెస్ లు మునిగిన వారికి ధన సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.సాంబశివరావు, లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ డి. గోపీనాథ్, విజయవాడ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.టి.మల్లేశ్వరరావు, ఈస్ట్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా.బి.హనుమయ్య, అసోసియేషన్ కోశాధికారి బి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన గ్రామపంచాయతీ కార్మికుడు కురుమర్తి దేవయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు ఎం సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలోని షేర్ మహ్మద్ పేట గ్రామంలో ఇటీవల మతి చెందిన పారిశుధ్య కార్మికుడు కురుమర్తి దేవయ్య కుటుంబాన్ని ప్రజాసంఘాల నాయకులతో కలిసి గురువారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, జె వెంకటరావు పాల్గొన్నారు.

29 నుంచి నుంచి ఆటల పోటీలు

ప్రజాశక్తి-తిరువూరు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తిరువూరు నియోజవర్గ స్థాయి ఆటలు పోటీలు, క్రీడాకారుల ఎంపిక ఆదివారం నుంచి ప్రారంభమవుతాయని నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయ కో ఆర్డినేటర్ ఎం రమేష్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ప్రారంభమవుతాయని ఈ నెల 29న అండర్ 14, అండర్ 17 బాలురకు, 30న అదే కేటగిరికి చెందిన బాలికలకు ఆటలు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1న బాలబాలికలకు కలిపి అథ్లెక్స్ పోటీలు నిర్వహించబడతాయని రమేష్ తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో పోటీల నిర్వహణకు సంబంధించిన తేదీలు ఖరారు చేసినట్లు వెల్లడించారు.

వేగంగా కట్టలేరు రోడ్డు పునరుద్ధరణ

ప్రజాశక్తి-గంపలగూడెం: గడిచిన 48 గంటల్లో వివిధ ప్రదేశాలలో పడిన వర్షపు నీటితో స్థానిక కట్టలేరు రోడ్డునూ మళ్లీ రాకపోకలకు అంతరాయం కలిగింది. రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. దీంతో గురువారం అధికార పార్టీ నాయకులు శరవేగంగా పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఒకపక్క రహదారి పునరుద్ధరణ పనులు చేపడుతుండగానే ప్రయాణికులు వస్తున్నా పనులకు ఆటంకం కలగకుండా చూస్తున్నారు.

4న దాండియా మహోత్సవం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

దసరా ఉత్సవాల సందర్భంగా ది విజయవాడ ఛాండియా మహోత్సవ్ కార్యక్రమాన్ని ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్ బ్లూమింగ్ డేల్ , జిజ్ఞాస సంస్థల ఆధ్వర్యంలో అక్టోబర్ 4న ఘనంగా నిర్వహించబోతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న అనేక సంఘాల ప్రతినిధులతో "కర్టెన్ రైజర్ మరియు సిడి లాంచ్" కార్యక్రమాన్ని పెనమలూరులోని బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించారు. ప్రముఖ వ్యాపారవేత్త 'పోలవరపు కోటేశ్వరరావు సాహితి సాంస్కృతిక సమితి అధ్యక్షుడు గోళ్ల నారాయణరావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ 4న పెనమలూరు బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్లో మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సివల్ హర్ సిమ్రాన్ కౌర్, చందన బ్రదర్స్ అధినేత వాందిని చందన, జిజ్ఞాస సంస్థ సీఈవో గాయత్రి వరిగొండ, హన్స్ రాజ పటేల్, వేణు కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలని తద్వారా మంచి భవితను సొంతం చేసుకోవచ్చని హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ. నారాయణరావు అన్నారు. ఎస్‌జిఎస్ అండర్- 19 బాల బాలికల హ్యాండ్‌బాల్, చెస్ సెలక్షన్స్ కేబీఎన్ కళాశాల ఆవరణలో గురువారం జరిగాయి. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో మంచి ఉత్సాహాన్ని ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ కే నారాయణరావు, కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, కేబీఎన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ విజయబాబు, ఫైన్ కళాశాల డైరెక్టర్ టీ నరేంద్ర, పీబీ సిదార్థ జూనియర్ కళాశాల పీడీ మార్కండేయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నారాయణరావు

బాధితులందరికీ పరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-భవానీపురం: నమోదు చేసిన జాబితాలో కొంతమంది పేర్లు రాలేదని, వరద బాధితులందరికీ నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. సిపిఎం పశ్చిమ సిటీ నాయకులు బోయి సత్యబాబు గురువారం 44వ డివిజన్ విద్యాధరపురం లేబర్ కాలనీలోని వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించి బాధితుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ ఎన్యూమరేషన్ చేసి విధంగానే వరద బాధితులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని అలాగే షాపులో లక్షలు రూపాయలు నష్టం వాటిల్లిందని, వారికి కూడా తగు న్యాయం చేయాలని కోరారు. ఈ పర్యటనలో 44వ డివిజన్ కార్యదర్శి మోహన్, ఎం.శ్రీను, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి తెగుళ్లపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-వత్సవాయి: పత్తిలో గులాబి రంగు పురుగు నివారణ నల్ల తామర పురుగు నివారణలో సుడి దోమ సమగ్ర యాజమాన్య చర్యలపై రైతులకు కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ సంస్థ నుండి డైరెక్టర్ మనోజ్పురి గోస్వామి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ భవాని వివరించారు. మండలంలోని భీమవరం గ్రామంలో కేంద్రీయ సమగ్ర సస్య రక్షణ కేంద్రం విజయవాడ ఆధ్వర్యంలో కషి విజ్ఞాన కేంద్రం గరికపాడు వారి ఆధ్వర్యంలో గంటలపై నిర్వహించారు మిరప మరి ఎవరి ఆశించే చీడపీడకలు వాటి సమగ్ర నివారణ చర్యలు భూసార పరీక్ష సమగ్ర పోషణ యాజమాన్యం ద్వారా అధిక దిగుబడి నికర ఆదాయం పొందే మార్గాలను వివరించారు లింగాకర్షణ బుట్టలు జిగురు ఆటలు జీవ రసాయనాలు వాటి ఉపయోగాలు గురించి శాస్త్రవేత్తలు వివరించారు. పెద్ద సంఖ్యలో రైతులు హాజరై అడిగి తెలుసుకున్నారు కషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ కృష్ణంరాజు ఉద్యానవన శాఖ అధికారిని వర్ధిని ఎస్ వీరయ్య చౌదరి శశి రక్షణ అధికారి ప్రేమ రంజిత సురేష్, సహాయ సంరక్షణ అధికారులు పాల్గొన్నారు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.